TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 69 | 01 గురువారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

కేసీఆర్ కట్టినవాటికి రేవంత్ రిబ్బన్లు కట్ చేస్తున్నారు

- రేవంత్ రెడ్డి ఒక రిబ్బన్ కటింగ్ సీఎం అని పాడి కౌశిక్ రెడ్డి విమర్శ
- సిరిసిల్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధిలో 10 శాతం కొడంగల్‌లో చేయాలని సవాల్
- రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ...

ఢిల్లీలో వాయు కాలుష్యం

టపాసుల వాడకంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



దేశంలో అత్యంత వాయు కాలుష్యం ఉన్న నగరాల్లో ఢిల్లీ ఒకటి. అలాంటి నగరంలో టపాసుల వాడకం విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. టపాసుల్ని పూర్తిగా నిషేధించలేమని, అలాగే, 24 గంటలపాటు అనుమతివ్వలేమని కోర్టు వ్యాఖ్యానించింది. అందుకే, మధ్యంతరంగా ఒక పరిష్కారం కనుగొనాలని కోర్టు అభిప్రాయపడింది. ఢిల్లీలో టపాసుల వినియోగాన్ని నియంత్రించాలని కోరుతూ దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. ఢిల్లీలో టపాసుల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించలేం. అలా చేస్తే కొందరి మనోభావాలు దెబ్బతింటాయి. అలాగని, టపాసులు కాల్చేందుకు 24 గంటలు అనుమతి ఇవ్వలేం. దీనివల్ల పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు చాలా ఇబ్బందులు పడుతారు. అందుకే, ఈ విషయంలో ఒక మధ్యంతర పరిష్కారం అవసరం. అలాగే, కాల్చే టపాసులు ఎలాంటివి ఉండాలి.. ఎంత కాలుష్యం విడుదల చేసేవి.. ఎంత శబ్ద కాలుష్యాన్నిఅనుమతించాలి వంటి విషయాల్లో కొన్ని నిబంధనలు రూపొందించాలి.

మిగతా 2 లో

ఆసియా క్రీడల్లో ఆర్చర్ చికితకు ఒకేరోజు

రెండు స్వర్ణాలు

సీఎం రేవంత్ రెడ్డి అభినందన







- ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చర్ చికితకు రెండు స్వర్ణాలు
- చికితను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంస
- ఈ విజయంతో 2028 ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన చికిత
- పెద్దపల్లి జిల్లాకు చెందిన క్రీడాకారిణి చికిత


2 లో



పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు: కేటీఆర్



2 లో



ఎలాన్ మస్క్, డెల్టా సీఈవో మధ్య మాటల యుద్ధం

తారాస్థాయికి..!

ప్రముఖ విమానయాన సంస్థ డెల్టా ఎయిర్‌లైన్స్ సీఈవో ఎడ్ బాస్టియన్ , టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తమ విమానాల్లో వైఫై సేవల కోసం మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ (ఖుతీశ్రీఅఅన) ను కాదని, అమెజాన్ కు చెందిన 'లియో' శాటిలైట్ వ్యవస్థను ఎడ్ బాస్టియన్ ఎంచుకోవడంపై మస్క్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు డెల్టా సీఈవో ఎడ్ బాస్టియన్ తన ఉద్యోగాన్ని కోల్పోతారని హెచ్చరించారు.

మిగతా 2 లో



బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌ను డ్రగ్స్ లేని రాష్ట్రంగా చేస్తాం.. అమిత్ షా

పంజాబ్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. బీజేపీ ప్రస్తుతం పంజాబ్‌లో నషా ముక్త్ పంజాబ్ యాత్ర పేరిట ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పంజాబ్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బీజేపీ ఈ కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగంగా పంజాబ్, జలంధర్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీపై, కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించారు.వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అందుకే, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పంజాబ్ ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటేస్తే.. పంజాబ్‌లో అధికారంలోకి వస్తే డిసెంబర్ 31, 2029లోపు రాష్ట్రాన్ని డ్రగ్స్ లేని రాష్ట్రంగా మారుస్తాం అన్నారు. కృత్రిమ మత్తు పదార్థాల్ని అమ్ముకునేందుకు పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం అనుమతించిందని ఆరోపించారు. పంజాబ్‌లో రైతులు, పరిశ్రమలు,వ్యవసాయం,శాంతిభద్రతలసమస్య,మహిళల రక్షణవంటిసమస్యలు ఉన్నాయన్నారు.

మిగతా 2 లో

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ...

మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!



2 లో

- -జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి
- -కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలని పిలుపు
- -సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ
- -నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య
- -గ్యారెంటీ పథకాలు ఉచితాలు కావన్న డిప్యూటీ సీఎం

నో 'నో యూపీఐ డే'

అక్టోబర్ 2న ఎప్పట్లాగే యూపీఐ సేవలు..!



యూపీఐ లావాదేవీల పై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీ కి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టతలపెట్టిన 'నో యూపీఐ డే రద్దయ్యింది. వ్యాపార సంఘాలు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిపాదనపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుదని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది.ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని ఆ ప్రతినిధి బృందం కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు. దాంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు.

ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ..

సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్న సీఎం



2 లో

- వర్చువల్ కోర్సులతో స్కిల్స్ పెంచుకోవాలని సూచన
- తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వద్దని ఆదేశాలు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచన

రాజస్థాన్‌తో

ఒప్పందం రద్దు చేయండి: సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ



TGTEL/26/A5513
వార్తదీపిక

ఆసియా క్రీడల్లో ఆర్చర్ చికితకు ఒకేరోజు
రెండు స్వర్ణాలు..
సీఎం రేవంత్ రెడ్డి అభినందన

ఆసియా క్రీడల్లో ఒకే రోజు రెండు స్వర్ణ పతకాలు సాధించి సత్తా చాటిన తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితా రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. తన అద్భుత విజయంతో చికిత తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని, రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని కొనియాడారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేస్తూ, చికిత పట్టుదల, నిరంతర సాధన, దృఢ సంకల్పం యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఆమె ప్రతిభను గుర్తించి వెన్నంటి నిలిచిన తల్లిదండ్రులకు, శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన చికిత.. ఆసియా క్రీడల్లో కాంపౌండ్ ఉమెన్స్ టీమ్, మిక్స్‌డ్ టీమ్ విభాగాల్లో స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది. ముఖ్యంగా, మిక్స్‌డ్ టీమ్‌లో తన భాగస్వామి సాహిల్ జాదవ్‌తో కలిసి సాధించిన ఈ విజయంతో ఆమె 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం విశేషం. ఈ విజయం తెలంగాణ క్రీడా రంగంలో నూతనోత్సాహాన్ని నింపింది.

ఢిల్లీలో వాయు కాలుష్యం టపాసుల వాడకంపై సుప్రీంకోర్టు
కీలక వ్యాఖ్యలు

కొన్ని గంటలపాటే టపాసులు కాల్చేందుకు అనుమతివ్వాలి. అది ఎంత వరకు అనేది తేల్చాలి. ఈ అంశాల్లో కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. టపాసులు కాల్చే విషయంలో, అనుమతించే విషయంలో తాము సూచించిన నిబంధనల్ని పరిశీలించాలని.. ఈ విషయంలో స్పందన తెలియజేయాలని కోర్టు కేంద్రానికి సూచించింది. కేసు తదుపరి విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. ఢిల్లీలో మామూలుగానే భారీ వాయు కాలుష్యం నమోదవుతుంది.ముఖ్యంగా శీతాకాలంలో కాలుష్య ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కాలుష్యాన్ని తగ్గించేందుకు కొన్నేళ్లుగా అక్కడి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. అలాంటిది. కొన్ని ఫెస్టివల్స్ సందర్భంగా టపాసులు కాల్చడంతో ఇంకా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే, ఈ అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌ను డ్రగ్స్ లేని రాష్ట్రంగా చేస్తాం.. అమిత్ షా

బీజేపీ ఇచ్చిన హామీలపై కేజ్రీవాల్ అండ్ కంపెనీ ఏం స్పందిస్తుందో చూడాలని షా అన్నారు. ఇచ్చిన హామీల్ని బీజేపీ నెరవేరుస్తుందని గుర్తు చేశారు. మోదీ నాయకత్వంలో కాశ్మీర్‌లో బీజేపీ తీవ్రవాదాన్ని అంతం చేసిందన్నారు. అలాగే, 50 ఏళ్లుగా దేశంలోని కీలక సమస్య అయన నక్సలిజాన్ని నిర్మూలించామన్నారు. ఇప్పుడు పంజాబ్ నుంచి డ్రగ్స్‌ను అంతం చేస్తామని హామీ ఇచ్చారు.2004 నుంచి 2014 వరకు దేశంలో కాంగ్రెస్ కూటమి అధికారంలో ఉన్న సమయంలో 26 లక్షల కేజీల డ్రగ్స్‌ను సీజ్ చేస్తే.. 2014 నుంచి 2024 వరకు తమ ప్రభుత్వం 1.2 కోట్ల కిలోల డ్రగ్స్ సీజ్ చేసిందని వివరించారు. కాంగ్రెస్ (యూపీఏ) హయాంలో సీజ్ చేసిన డ్రగ్స్ విలువ రూ.40,000 కోట్లు అయితే, తమ ప్రభుత్వం రూ.1.90 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేసిందని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ...
మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!

వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు.ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ..
సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచన

ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతరం కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందిస్తున్న సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్య శిక్షణ, అన్న క్యాంటీన్లు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో వసతులపై చర్చించారు.కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు చెప్పారు. ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. రియల్‌టైమ్‌లో పనిచేసేలా ఉద్యోగులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. వర్చువల్ కోర్సుల ద్వారా కూడా తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలని చెప్పారు.ఐఏఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఓరియెంటేషన్ తీసుకుంటూ నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటారని.. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా నిరంతర నైపుణ్యాభివృద్ధి అవసరమని సీఎం అన్నారు.పట్టణాల్లో తాగునీటి సమస్యపై కూడా సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో పట్టణాల్లో తాగునీటి సమస్య చాలా వరకు తగ్గిందని అధికారులు తెలిపారు. రాయలసీమలో రెండు మున్సిపాలిటీల్లో స్వల్పంగా సమస్య ఉందని, దాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.విశాఖపట్నంలో భూగర్భ జలాలు రీఛార్జ్ కావడంతో తాగునీటి సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు వివరించారు. పట్టణాలు, గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. వర్షాలు కురిశాయని నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచించారు.ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సీఎం చెప్పారు. సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు: కేటీఆర్

-తెలుగు గడ్డపై పుట్టిన పార్టీ జాతీయ స్థాయికి ఎందుకు విస్తరించకూడదన్న కేటీఆర్

-నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే షారుఖ్ అవుతానా? అని ప్రశ్న

-తదుపరి సీఎం కేసీఆర్ అని ధీమా

పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన, పార్టీ పేరు మార్పుపై వివరణ ఇచ్చారు.తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయిలో విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు గడ్డపై పుట్టిన రాజకీయ పార్టీ కూడా జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే పార్టీ పేరు మార్చామని తెలిపారు. రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆయన జోస్యం చెప్పారు. తదుపరి సీఎం కేసీఆరేనని, తాను కాదని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలు పూజించే రాముడు, శివుడి మధ్య తేడాలు సృష్టించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు వంటి ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడమే ఈ రెండు జాతీయ పార్టీల విధానమని విమర్శించారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా చేసిన పరిశోధనలో వెల్లడైన అంశాలు నిజమేనని చాలామంది నమ్ముతున్నారని, దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అయితే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

ఎలాన్ మస్క్, డెల్టా సీఈవో మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి..!

ఈ హెచ్చరికలు ఇప్పుడు సంచలనంగా మారాయి. డెల్టా సీఈవో ఎడ్ బాస్టియన్.. ఎలాన్ మస్క్ ప్రతిష్టపై చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి కారణంగా తెలుస్తోంది. ఒక కంపెనీ కార్యక్రమంలో ఉద్యోగులతో కలిసి మాట్లాడుతూ.. మస్క్‌తో కలిసి పనిచేయడానికి తాము ఇష్టపడటంలేదని ఎడ్ బాస్టియన్ అన్నట్లు ఏవియేషన్ రిపోర్టర్ ఒకరు వెల్లడించారు. 'మస్క్ ప్రతిష్ఠ గురించి మీకు తెలిస్తే ఆయన గురించి బయట చెప్పేవన్నీ నిజాలే' అని ఎడ్ బాస్టియన్ వ్యాఖ్యానించినట్లు ఆ రిపోర్ట్ పేర్కొన్నది.ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో మస్క్ దృష్టికి వెళ్లాయి. దీనిపై ఆయన ఘాటుగా స్పందించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఎడ్ బాస్టియన్ తన నిర్ణయంవల్ల తన ఉద్యోగాన్ని కోల్పోతారని హెచ్చరించారు. అంతటితో ఆగకుండా డెల్టా కనెక్టివిటీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. స్టార్‌లింక్ కనెక్టివిటీ లేనందున ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థను బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా చేయాలంటే దాన్ని డెల్టా విమానంలో ఉంచడమే సరైన మార్గమన్నారు.ఈ నిర్ణయంవల్ల డెల్టా గణనీయమైన సంఖ్యలో కస్టమర్లను కోల్పోవచ్చని ఆయన గతంలోనే హెచ్చరించారు. గత మార్చి నెలలో డెల్టా ఎయిర్‌లైన్స్, అమెజాన్‌తో బహుళ-సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం 2028 నుంచి దశలవారీగా 500 విమానాల్లో అమెజాన్ 'లియో' శాటిలైట్ ఆధారిత వైఫై సేవలను ప్రారంభించనుంది. అయితే యునైటెడ్ ఎయిర్‌లైన్స్ వంటి అనేక ప్రత్యర్థి సంస్థలు ఇప్పటికే తమ విమానాల్లో వేగవంతమైన స్టార్‌లింక్ సేవలను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో డెల్టా నిర్ణయం చర్చనీయాంశంగా మారింది.

తుమ్మ.రాజమణి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ
డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.

దిపీక న్యూస్ ప్రతినిధి

మెదక్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు తుమ్మ. లక్ష్మీనారాయణ తల్లి తుమ్మ రాజమణి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి మెదక్ పట్టణంలోని నవపేటకు చేరుకుని రాజమణి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుమ్మ లక్ష్మీనారాయణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజమణి మృతి బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.వీరి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్‌గౌడ్,నాయకులు లింగారెడ్డి, పెరిక.కిషన్,బొద్దుల సంతోష్, మాయ శ్రీనివాస్, మంభోజిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.





గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దుమారం..
కాంగ్రెస్‌ను నిలదీసిన కవిత

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల ల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానా నికి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఇద్దరు అభ్యర్థుల నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా కవిత స్పందించారు. "రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లు... రెండు చోట్లా రెడ్డి నేతలకే టికెట్లు... ఇది పూర్తి సామాజిక అన్యాయం కాదా?" అని ఆమె ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉంటుందని, కేవలం ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడం తెలంగాణ ఆత్మగౌరవానికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు.

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి: సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ

-రాజస్థాన్‌కు 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం

-తెలంగాణ వనరులతో ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ఇవ్వడమేంటని ప్రశ్న

-రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సింగరేణి నుంచి రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచి, నీరు గోదావరి నది నుంచి సేకరిస్తున్నారని, అలాగే భూమి కూడా తెలంగాణదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను మన అవసరాలకు వినియోగించకుండా వేరే రాష్ట్రానికి కేటాయించడంపై నిలదీశారు.తెలంగాణలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతుంటే, రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ఇవ్వడానికి సిద్ధపడటం దారుణమని హరీశ్ రావు అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు కనీసం 7-8 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని తన లేఖలో స్పష్టం చేశారు.

బాహ్య మూల్యాంకనం
రద్దు చేయాలి

-తరగతి గది బోధనకు ఆటంకం.. విద్యార్థుల అభ్యసనపై ప్రభావం

-30 వేల మంది టీచర్లు ఐదు రోజులపాటు మూల్యాంకన విధుల్లోకి

దిపీక న్యూస్ ప్రతినిధి

పాఠశాల విద్యలో ప్రవేశపెట్టిన బాహ్య మూల్యాంకన విధానాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మెదక్ జిల్లా అధ్యక్షులు యాదగిరి కొంగోటి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు.బాహ్య మూల్యాంకనం వల్ల తరగతి గది బోధనకు ఆటంకం కలగడంతో పాటు విద్యార్థుల అభ్యసన ప్రక్రియపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు పేర్కొన్నారు. సమ్మెటివ్ అసెస్‌మెంట్ పరీక్షల జవాబు పత్రాలను విషయాన్ని బోధించిన ఉపాధ్యాయులే మూల్యాంకనం చేస్తే విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, బోధనా వ్యూహాలను మార్చుకునేందుకు, రెమెడియల్ తరగతులు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం బాహ్య మూల్యాంకనం నిర్వహిస్తే ఉన్నత పాఠశాలల్లో సుమారు 20,500 మంది, ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 12,300 మంది ఉపాధ్యాయులు మూల్యాంకన విధుల్లో పాల్గొనాల్సి వస్తుందని పేర్కొన్నారు. మొత్తంగా దాదాపు 30 వేల మంది టీచర్లు ఐదు రోజులపాటు తరగతి గదులకు దూరమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒకరు, ఇద్దరు టీచర్లే పలు తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో ఉపాధ్యాయులను మూల్యాంకన విధులకు కేటాయిస్తే విద్యార్థుల బోధన మరింత దెబ్బతింటుందని పేర్కొన్నారు.పాఠశాలల్లో కొనసాగుతున్న ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ల ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను సమీక్షించి అకాడమిక్ మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఎంఈఓ, డీవైఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేసి పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులపై అవిశ్వాసం కలిగించేలా, తరగతి గది బోధనకు ఆటంకం కలిగించేలా ఉన్న బాహ్య మూల్యాంకన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజం

పదవీ విరమణ పొందుతున్న పోలీసు అధికారులకు ఘన సన్మానం

వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 30, దీపిక న్యూస్ ప్రతినిధి :

పదవీ విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డిలు అశోక్, జహీరుద్దీన్, మల్లికార్జున్ హెడ్ కానిస్టేబుల్, అశోక్ కానిస్టేబుల్ లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమని, సర్వీస్ కాలమంతా ఎలాంటి ప్రతికూల రిమార్కులు లేకుండా సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. ఒక ఉద్యోగి విజయవంతంగా తన విధులను నిర్వర్తించడంలో ఉద్యోగితో పాటు వారి కుటుంబ సభ్యుల సహకారం, బాధ్యత కూడా ఎంతో కీలకమని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖ తరపున వారికి, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్., అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదానాగరాజు, ఆర్ఐ సురేష్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, పదవీ విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు జావీద్ అలీ, పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిర్గాపూర్ కంగ్టి పోలీస్ స్టేషన్ ల తనఖీ

పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలన

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం సిర్గాపూర్ పోలీస్ స్టేషన్, కంగ్టీ సర్కిల్ కార్యాలయాలను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ఖేడ్ డీఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. పోలీసు స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న, కేసులకు సంబంధించిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించిన ఆస్తులను కోర్టులో సమర్పించే వరకు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచాలని, స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో జరిగిన నేరాలను పార్ట్--×× మ్యాప్‌లో గుర్తించాలని, ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను క్రైమ్ ప్రోన్ ఏరియాలు/బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, పగలు, రాత్రి బీట్ విధుల్లో నిఘాను పెంచాలని సూచించారు. మిస్సింగ్ కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాటిని త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల నుంచి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై సిబ్బంది పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణ, దర్యాప్తులో వాటిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్--1 నుంచి పార్ట్--5 వరకు ఎలాంటి పెండింగ్ లేకుండా సిసిటీఎన్ఎస్ -2.0లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్, ఎన్.బి.డబ్ల్యూ కేసుల ఛేదనకు సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా, సాగుపై కఠినంగా వ్యవహరించాలన్నారు. సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని జిల్లా ఎస్పీ, అధికారులు, సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. ఈ వార్షిక తనిఖీల సందర్భంగా జిల్లా ఎస్పీ వెంట ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి, సిర్గాపూర్ ఎస్ఐ మహేష్, సర్కిల్ ఎస్ఐలు తదితరులు ఉన్నారు.







దొంగల ముఠా దొరికారు

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

రూ.4లక్షలు, 8 తులాల బంగారం స్వాధీనం

పాత్రికేయుల సమావేశంలో పోలీసుల వెల్లడి

తాండూర్, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్తుల ముఠాను తాండూర్ పట్టణ పోలీసులు శాఖ చక్యంగా అరెస్టు చేశారు, వారి నుంచి 8 తులాల బంగారం ఆభరణాలు, రూ.4 లక్షలు నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి నర్సింగ్ యాదవ్ తెలిపారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ తాండూర్ టౌన్ గాంధీనగర్ కు చెందిన వెల్డింగ్ షాప్ యజమాని అబ్దుల్ జహీర్ ఈనెల 13నాతన భార్యతో కలిసి కర్ణాటకలోని సెడశీ వెళ్లారని, అదేరోజు రాత్రి తిరిగి వస్తూ ఫోన్లో ఇంటి సీసీటీవీ పరిశీలించి చూడగా కెమెరాలు పనిచేయకపోవడంతో అనుమానం వచ్చి ఇంటికి చేరుకున్నారు. మెయిన్ డోర్ తాళం విరగొట్టి బీరువాలో ఉన్న రెండు తులాల గోల్డ్ నెక్లెస్ 20 తులాల వెండి పట్టీలు 19 తులాల కాళ్ళ కడియాలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. సెప్టెంబర్ 14న పోలీసులకు ఫిర్యాదు చేశాడు సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టారు మంగళవారం ఉదయం తాండూర్ బస్టాండ్ వద్ద అనుమానంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోనికి తీసుకొని,విచారించగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి అరెస్ట్ అయిన వారిలో మహబూబ్ నగర్ జిల్లా గండేడ్ మండల్ లింగంపల్లికి చెందిన ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ అడుగుల బాబు ఎ-1, యాలాల్ మండల్ కమల్ పూర్ నివాసి ఆటో డ్రైవర్ బోయిన శ్రీకాంత్ ఎ-2,తాండూర్ మార్కండేయ కాలనీ చెందిన ట్రాక్టర్ మెకానిక్ కె ప్రవీణ్ అలియాస్ కమ్మరి ప్రవీణ్ ఎ-3 ఉన్నారు గతంలో దొంగతనంలో జైలుకు వెళ్లిన ఏ వన్, ఏ టు లు అక్కడ పరిచయం ఏర్పడి జైలు నుంచి బయటకు వచ్చారు. ఎ-3 తో కలిసి గ్యాంగ్ గ ఏర్పడి వరుస చోరీలకు పాల్పడు తున్నారు.
ఈ ఏడాది నవంబర్లో రాజీవ్ కాలనీలో మూడు తులాల బంగారం 50 గ్రాముల వెండి దొంగిలించారు. ఈ నెల 13న గాంధీనగర్లో దొంగతనం. అలాగే ఈనెల 16 మిత్ర నగర్ లో ఉన్న ఇంట్లో ఆరు తులాల బంగారం, రూపాయలు లక్ష నగదు చోరీ చేసినట్లు నిందితులు విచారణలో ఒప్పుకున్నారని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ పరమేష్ గౌడ్, ఎస్ ఐ విట్టల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ఆసుపత్రిలో బాలింత శిశువు మృతి

తాండూర్, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవం అనంతరం బాలింత తో పాటు పుట్టిన ఆడ శిశువు మృతి చెందిన సంఘటన ఎంసిహెచ్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, జిన్గర్తి కి చెందిన బాలమని కర్ణాటక రాష్ట్రం సెడెం సమీపంలోని అనంతపూర్ కు చెందిన రాజుతో గత సంవత్సరం క్రితం వివాహం జరిగింది. మొదటి కానుపు కోసం బాలమణిని తల్లిదండ్రులు బాలప్ప గోవిందమ్మలు బుధవారం 9. గంటలకు మాతా శిశు ఆసుపత్రికి తీసుకోచ్చామని, సమయానికి ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోగా రెండు గంటల వరకు తమ కూతురు నరకయాతన పడిందని ఓపి టిక్కెట్టుకు మమ్మల్ని పంపించి ఓపి తీసుకొని వచ్చేలోపే తల్లి బిడ్డ మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కూతురు జన్మించిన శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తల్లి బిడ్డ మృతి చెందడం తో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, యలాల్ ఎస్.ఐ. విఠల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ జావిద్ ఆసుపత్రికి చేరుకొని ఘటన వివరాలు తెలుసుకున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆసుపత్రిలో నిత్యం మరణాలు కొనసాగుతున్నాయని కౌన్సిలర్ జావిద్, కుటుంబ సభ్యులు వైద్యులతో వాగ్వాదం చేశారు. బాలింత శిశువు మృతికి కారణమైన వైద్యులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ విలీనం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

కార్మికుల హక్కుల కోసం టిజేఎంయూ పోరాటం

టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి









సంగారెడ్డి, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో టిజేఎంయూ రాష్ట్ర కార్యదర్శి అభ్యర్థి హనుమంతుకు మద్దతుగా సంగారెడ్డిలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నిర్మల జగ్గారెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , డిపో గౌరవ అధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న కార్మికుల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఎన్నికల అనంతరం ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను హీనంగా చూసిందని ఆమె విమర్శించారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న హనుమంతు మంచి వ్యక్తి అని పేర్కొన్న నిర్మల జగ్గారెడ్డి, అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో గదా గుర్తుకు ఓటు వేసి హనుమంతును గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హనుమంతు చేస్తున్న పోరాటానికి అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి అభ్యర్థి హనుమంతు ఆరోపించారు. కార్మికుల అవసరాలను అడ్డుపెట్టుకుని చందాల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండతో టిజేఎంయూ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన, కార్మికుల సమస్యల పరిష్కారం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కోసం తమ సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. నిర్వహించిన ర్యాలీలో పలువురు టిజేఎంయూ నాయకులు, ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

నూతనంగా ఎన్నికైన జిసిఎవోఏ రాష్ట్ర కార్యవర్గం

తాండూర్, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల సంఘం (జిసిఎవోఏ)-2026 -28.సంవత్సరాలకు నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో అధ్యక్షులుగా వి. నవీన్, ప్రధాన కార్యదర్శి గా మహమ్మద్ సులేమాన్ అహ్మద్, కోశాధికారి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిహెచ్ అరవింద్, ఉప అధ్యక్షులుగా జేవిఎస్ లక్ష్మి, పి. మాధవి, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఎండి అజాద్ అలీ, జీ. కరుణాకర్, ఎన్.స్వరూపరాణిలు నూతనంగా ఎన్నికయ్యారు. సంఘం అభివృద్ధికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల సంక్షేమానికి తమ పూర్తి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.



సిద్ధివినాయక ఆలయంలో ట్రస్ట్ సభ్యుల తీరుపై విమర్శలు

దర్శనాలపై ఆంక్షలు మీడియాపై దురుసు ప్రవర్తన

ఆలయ నిర్వహణను ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తేవాలని భక్తుల డిమాండ్

జహీరాబాద్, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన జిల్లా న్యాల్కల్ మండలం రేజింతల్ గ్రామంలోని సిద్ధివినాయక ఆలయ నిర్వహణపై భక్తులు, స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తమ నిర్ణయాలనే అమలు చేయాలని పట్టుబడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దర్శనం విషయంలోనూ భక్తులకు పలు ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేకంగా కొబ్బరికాయల టెండర్ ఎంత మొత్తానికి ఇచ్చారు? భక్తుల నుంచి కొబ్బరికాయకు రూ.50 వసూలు చేయడానికి కారణమేంటి? వాహనాల పార్కింగ్ ద్వారా వచ్చే ఆదాయం ఎంత? తదితర వివరాలను బహిర్గతం చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయానికి వచ్చే ఆదాయం ఎలా ఖర్చు చేస్తున్నారనే దానిపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. సిద్ధివినాయక ఆలయానికి తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని భక్తులు అభిప్రాయపడుతున్నారు ఆలయంలో రాజకీయ జోక్యం తగ్గించి, దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్వహించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఆలయ ఆదాయాలు, టెండర్లు, పార్కింగ్ వసూళ్లు, దర్శన విధానంపై అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.



అభివృద్ధి పనులకు శ్రీకారం

ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టన పలు అభివృద్ధి పనులకు శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు శ్రీకారం చుట్టారు. పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రతి వార్డులో అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నాం. ప్రజల సమస్యలను పరిష్కరించి, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని, అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి. ప్రజల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మాణిక్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, సీనియర్ నాయకులు నామా రవికిరణ్,కౌన్సిలర్ లు పర్వీన్ జహాన్ యాకూబ్,పాండు ముదిరాజ్, స్వప్న ప్రవీణ్, అన్నపూర్ణ అశోక్ శేరి, అబ్దుల్లా, మహిపాల్, జాకీర్, విశ్వేశ్వర్ ,రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





సుదీర్ఘ సేవలకు ఘన సన్మానం

స్థలం, సెప్టెంబర్ 30:

స్థానిక సైబరాబాద్ కమిషనరేట్/కార్యాలయంరిలిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ముత్యం రెడ్డి డిసిపి క్రైమ్స్ అండ్ ఈవో డబ్లు సైబరాబాద్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, సహచర ఉద్యోగులు ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ.. ఉద్యోగిగా బాధ్యతలను అంకితభావంతో నిర్వహించి, సహచరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన అందించిన సేవలు, అనుభవాలు పోలీసు పోలీసు శాఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన డీసీపీ ముత్యంరెడ్డిని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ముత్యం రెడ్డి మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో సహకరించిన అధికారులు, సహచర ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని సహచరులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో, సైబరాబాద్ సీపీ రమేష్, ఈవో డబ్ల్యూ, ఏసీపీలు, మురళీకృష్ణ, రవీందర్, ఇన్స్పెక్టర్లు, వెంకటేశ్వర్లు రమేష్ బాబు, లక్ష్మారెడ్డి, ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు





ఆర్టీసీ విలీనం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

మాజీ డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి సెప్టెంబర్ వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రచార ర్యాలీని మాజీ డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. టిజేఏంయూ అధ్యక్షులు తోపాజీ అనంత కిషన్ లు కలిసి ఆర్టీసీ ఎన్నికల్లో టిజేఎంయూ ను గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఆర్టీసీ విలీనం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి అన్నారు. టీజేఎంయూ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ఆర్యన్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తోపాజీ అనంత కిషన్ మాట్లాడుతూ టీ జె ఎమ్ యూ గెలుపు నల్లేరుపై నడక అని అన్నారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని విస్మరించిందని విమర్శించారు. ఆర్టీసీ ఎన్నికల్లో టీజేఎంయూను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. అంతకుముందు కొత్త బస్టాండ్ ముందు టీజేఎంయూ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్త బస్టాండ్ నుంచి ఆర్యన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ షఫీ హఫీజ్, వేలాది మంది ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.









సేవా సంకల్ప అబియాన్ లో విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

తాండూర్, సెప్టెంబర్ 30, వార్త దీపిక న్యూస్ :

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఫ్రెండ్స్ స్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను, ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు దేశభక్తి సామాజిక బాధ్యత సేవాభావం వంటి అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.వ్యాసరచన చిత్రలేఖ పోటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీంద్ర, కృష్ణా ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్, అభిలాష పండిత్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ పూర్తి

తాండూర్ సెప్టెంబర్ వార్త దీపిక న్యూస్ :

పట్టణంలో గుమస్తా నగర్ లోని కాళోజీ పార్క్ లో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఓపెన్ జిమ్ కోసం సిమెంట్ బెడ్ వేయించడం జరిగింది. ఇందుకుగాను వార్డు ప్రజలు మున్సిపల్ కౌన్సిలర్ వైశాలి రాజు గౌడ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ . రాజు గౌడ్, వార్డ్ వైస్ ప్రెసిడెంట్ నరేష్, రామకృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



ఆర్టీసీ విలీనం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

మాజీ డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి సెప్టెంబర్ వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రచార ర్యాలీని మాజీ డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. టిజేఏంయూ అధ్యక్షులు తోపాజీ అనంత కిషన్ లు కలిసి ఆర్టీసీ ఎన్నికల్లో టిజేఎంయూ ను గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఆర్టీసీ విలీనం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి అన్నారు. టీజేఎంయూ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ఆర్యన్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తోపాజీ అనంత కిషన్ మాట్లాడుతూ టీ జె ఎమ్ యూ గెలుపు నల్లేరుపై నడక అని అన్నారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని విస్మరించిందని విమర్శించారు. ఆర్టీసీ ఎన్నికల్లో టీజేఎంయూను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. అంతకుముందు కొత్త బస్టాండ్ ముందు టీజేఎంయూ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్త బస్టాండ్ నుంచి ఆర్యన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ షఫీ హఫీజ్, వేలాది మంది ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.





Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984